
శ్రీరస్తు శుభమస్తు

భగవతీ స్తోత్రమ్

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

భగవతీ స్తోత్రమ్ - భావార్థముతో -

01. జయ భగవతి దేవి నమో వరదే
జయ పాపవినాశిని బహుఫలదే।
జయ శుమ్భ-నిశుమ్భ కపాలధరే
ప్రణమామి తు దేవి నరార్తిహరే॥

జీవుల సమస్త పాపములను తొలగించి, వారిని అనేక విధములుగా ఆశీర్వదించి, దుష్ట రాక్షసులైన శుంభ నిశుంభులను మర్దించి, వారి శిరస్సులను చేత ధరించి, సజ్జనుల బాధలను నివారించి, వరములను ప్రసాదించే శ్రీ భగవతీ దేవికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

02. జయ చన్ద్రదివాకర-నేత్రధరే
జయ పావకభూషితవక్త్రవరే।
జయ భైరవదేహనిలీనపరే
జయ అన్ధకదైత్యవిశోషకరే॥

సూర్య చంద్రులను నేత్రములుగా కలిగి, తీక్షణమైన అగ్నివలె ప్రకాశించు ముఖమండలము కలదై, సకల భైరవ స్వరూపములలోనూ నిండి ఉన్నదై, అంధకాసురుని సంహరించినదైన శ్రీ భగవతీ దేవికి నమస్కరిస్తున్నాను.

- - - === - - -

03. జయ మహిషవిమర్ద్దినిశూలకరే
జయ లోకసమస్తకపాపహరే।
జయ దేవి పితామహవిష్ణునుతే
జయ భాస్కరశక్రశిరాఽవనతే॥

మహిషాసురుని సంహరించినదైన త్రిశులమును చేత ధరించినదై, సకల జగత్తులలోని జనుల పాపములను తొలగించునదై, బ్రహ్మ, మహావిష్ణువు, ఇంద్ర, సూర్య మొదలయిన దేవతలందరిచే ఆరాధింపబడునదైన, శ్రీ భగవతీ దేవికి నమస్కరిస్తున్నాను.

– – – === – – –

04. జయ షణ్ముఖ–సాయుధ–ఈశనుతే
జయ సాగరగామిని శమ్భునుతే।
జయ దుఃఖ–దరిద్ర–వినాశకరే
జయ పుత్రకలత్ర వివృద్ధికరే॥

స్వయముగా త్రిశూలధారియైన ఈశ్వరునిచే, షణ్ముఖుడైన శ్రీ కుమార స్వామిచే ఆరాధింపబడునదై, సాగరగామినిగా ఈశ్వరుని అభిమానమును చూరగొన్నదై, దుఃఖములను, పేదరికమును నశింపచేయునదై, భార్యా పుత్రులను ప్రసాదించునదైన శ్రీ భగవతీ దేవికి నమస్కరిస్తున్నాను.

– – – === – – –

05. జయ దేవి సమస్తశరీరధరే
జయ నాకవిదర్శిని దుఃఖహరే।
జయ వ్యాధివినాశిని మోక్షకరే
జయ వాంఛితదాయిని సిద్ధికరే॥

అన్ని రూపములను ధరించినదై, సకల జీవులలోనూ నిండి ఉన్నదై, దుఃఖములను తొలగించి స్వర్గధామమును ప్రసాదించునదై, సమస్త వ్యాధులను తొలగించి ముక్తి నిచ్చునదై, జీవుల ఇష్టార్థ కామములను ఒసంగునదైన శ్రీ భగవతీ దేవికి నమస్కరిస్తున్నాను.

– – – === – – –

06. ఏతద్వ్యాసకృతం స్తోత్రం యః పఠేన్నియతః శుచిః।
గృహే వా శుద్ధభావేన ప్రీతా భగవతీ సదా॥

శ్రీ వాస్య మహర్షిచే రచించబడిన ఈ స్తోత్రమును, నిత్యము భక్తి శ్రద్ధలతో పఠించినవారి ఇంట జగదీశ్వరి యైన భగవతి, స్థిరముగా కొలువై వారి పూజలను స్వీకరించి అనుగ్రహిస్తుంది.

– – – === – – –

– – ఇతి వ్యాసకృతం " భగవతీ స్తోత్రం " సంపూర్ణమ్ – –

– – – === – – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)